మినీ కథల పోటీలో మూడవ బహుమతి పొందిన కథ

# విషోదయం

— తనికెళ్ల భరణి —

క్షీరసాగరమథనం జరుగుతోంది! ధవళకాంతితో శాంతిలాగ....

ఓవైపు సురలు....ఓవైపు నరులు!

మందర పర్వతం .... వాసుకీ .... కల్వంలా చిలకడం....

మరి అసురులేరీ?

నరుల్లో వెతుక్కో....మనిషి చెర్మం వాళ్లు....మొసలి తలలవాళ్లు.... పయోముఖ విషకుంభాలు....

తేనెలో ఊరేసిన కత్తులు....మెత్తటి తడిగుడ్డలు....

ఓ వైపు సర్పాభరణ భూషితులు ... దరహాసవదనులు....

నిర్మల మనస్కులు .దేవతలు.... దేవతలే కాదు రుషులు..

మతాధిపతులు ... భక్తులు ... యోగులు....మహానుభావులు

మహాత్ములు....

త్రిమూర్తులు....

జీసస్..

శంకరాచార్య....

వివేకానంద .. అనేకానేకమంది కారణజన్ములు!

పావనకర్ములు ...

అంతా కలిసికట్టుగా .... గొలుసుకట్టుగా .... ఒకే త్రాటిమీద ... ఒకే తాటితో .... శాంతివచనాలు పలుకుతూ క్షీరాబ్ధిని చిలుకుతున్నారు .

మరోవైపు నరులు . వానరులు.... ఎడంఎడంగా . విడివిడిగా ....భయం భయంగా . .దొంగ నవ్వులతో కుట్రతో ...పాపం చేస్తో. . చిలుకుతున్నారు పాలసముద్రాన్ని...పాపాల సముద్రాన్ని

ఎక్కడో. . .ఓ.. కేక!!!

గోల....గొడవ....ఘోష....
తిట్లవర్షం.... నెత్తుటిబొట్ల వర్షం।....
'మీ దేవుడు గొప్పవాడు'
పరమశివుడు నవ్వాడు
మా దేవుడు గొప్పవాడు....
పరమాత్ముడు నవ్వాడు....

ఒక్కని నెత్తురు....
అరుణారుణరుధిరం....
బ్లడ్! .. ఖూన్ ...
బొట్లు....బొట్లు....కాలవ....నది..
జీవరసోత్తుంగతరంగం .... నెత్తురు
నది పొంగింది....



'జీసస్ ఈజ్ ది ఒన్లీవే' ..
కరుణామయుడి దరహాసం
'అల్లా తప్ప దేవుడ్లేడు....'
గాలి దయగా వీచింది...
కత్తులు మెరిసాయ్ ..
తలలు... కళ్లు .. ముక్కులు ...
చెవులు... చేతులుకాళ్లు ...మొండాలు

పిగ్గుతో ఎర్రబడింది ...క్షీరసాగరం
పచ్చిమాంసపు వెగటువాసన....
కన్నీళ్లు....జలపాతాల్లా....
వెక్కివెక్కి....ఏడ్పులు.... ...పెడ
బొబ్బలు....
దేవతలు పిగ్గుతో తలాంటుకున్నారు।
మోహిని ఉద్భవించింది

జగన్మోహిని .

ఇంద్రనీలపర్వంద్రపులాటి దరహాసం.

పక్షీంద్ర స్తంభించె అమృతభాండం

దేవతలు దోసిళ్ళతో తాగుతున్నారు.

అమృతం పంచిన రాత్రి

దేవతలందరి శరీరాలు ఏకమ యాయి.

ఒక్కరూపమే మిగిలింది.

ఏకేశ్వరుడు లోకేశ్వరుడు ..

మెల్లగా....ఆ స్వంలోకి...అలా..

అలా

అదృశ్యం అయిపోయాడు...

మోహిని అవాక్కైపోయింది .

కోటానుకోట్లసర్పాల్లాంటిచేతులు .

అమృతభాండం కోసం బుసబుసకొడ్తూ పంచుకున్నాయి.

తోపుడు...తొక్కుడు...మోహిని .

పారిజాతంలాంటి మోహిని ..నలిగ పోయింది!

అమృతభాండం అందకుండా పడి పోయింది ..

మెల్లిగా క్షీరసాగరంలోకి

పోటెక్కింది పాలసముద్రం

మళ్ళీ పైకొస్తోంది అమృత భాండం "కాదు". ఆ. మృత భాండం పరమేశ్వరుణ్ణి సైతం పట్ట బరిచిన కాలకూటం! . గరళం!!

మహాగోళంలో

అంతుపట్ట . ప్రజలూ....ఏంటి అజ్ఞానులు తప్ప .

మనుషులంతా అలా ఆకాశం కేసి చూస్తున్నారు .

పడుతుంది .ఎప్పుడో కురుస్తుంది .

అమృతం అంటూ

అలాచూస్తూనే వున్నారు....

చూస్తూనే వుంటారు .

అది విషం . హార్...పాయిజన్

అది తాగితే మానవజాతి సర్వనాశ నం....అయి పోకేం!

మరి దానికి తిరుగుడు; ...లేకేం!!

సర్వేజనాస్సుఖినోభవంతు!. ★

